: ఎస్. ప్రసన్నలక్ష్మి వీడిద

"అవునా అనగా ఓ అమ్మాయి ఆమెకు - ముప్పయివిళ్ళు"

పేరు - నర్మద

అందానికి - అపరంజిబొమ్మ.

ఆమెకు నవవత్సరాలు నంపాదించి పెట్టిన ఆస్తి ఇప్పటికీ వుంది. కానీ యేం లాభం? ఆమెకు ఇంకా పెళ్ళవ్వలేదు. వయసు చేసే అల్లరిని భరిస్తూ... మౌనంగా నిట్టూర్చేది. ఆమె రేపటి రోజుల్లో అదృష్టరేఖ వుందని జ్యోతిష్కులు చెప్పినప్పటినుంచీ ఆమెలో కొద్దిగా ఆశ. తన కోసమేరకు ఆ అదృష్టంకోసం ఎదురుచూస్తూ... తన వెర్రితనం అయిష్టంగా చదువుపాకులో... కాలాన్ని అతి భారంగా ఈడ్చుకొస్తుంది.

** ** ** ** **

"ఏయ్... నర్మదా" !

బస్‌స్టాండ్‌లో ఆమెకు కొంచెం దూరంలో నిలబడ్డ రాడ్‌మూక గేలి చేసిందామెను.

అనరే భయంతో పుస్తకాలను గుండెలకదుముకుని నిలబడ్డ నర్మద - మరింత భయంతో యింకా ముడుచుకుపోయింది.

"నందికాదకు మా శ్రీనుగాడి దగ్గరకొస్తావా? మా రవిగాడి దగ్గరకొస్తావా? లేక నా దగ్గరకొస్తావా? ఎవరు కావాలో తక్కువగా ఎంచుకో! ఇంకా ఎన్నాళ్ళు మాకీ విరహం" ఆమె చెవులకు తాకేలా... ఆ మూకలో ఒకడు అనేసరికి... అందరూ గొల్లుమన్నారు.

అటువంటి మాటలను వినడం వరుసలోకి అడుగుపెట్టినప్పటినుంచీ అలవాటైపోయింది నర్మదకు. దాదాపు నర్మద వాళ్ళ ప్రవర్తనకు అలవాటుపడిపోతున్నా... ఆమెలో ఎక్కడో విషాదం. ఆ విషయమై తల్లి నప్పుపెట్టిలోతుంది. కానీ... నర్మద తల్లితో రాబోడలేక... ఆమె కళ్ళు వర్షించని రోజంటూ లేదు.

** ** ** ** **

"ఐ లవ్ యూ" !

ఎప్పటిలా ఎకిలిపిలుపులు కాక... అరాధనలో కూడిన స్వరం వినిపించేసరికి ఆశ్చర్యంగా వెనక్కి గిరికి చూసింది - నర్మద.

[illegible]

క్యాంపస్ కొచ్చినప్పట్లా ఇదే స్థలంలో మిమ్మల్ని చూడటం అదుగుతుంది. ఎందుకో మిమ్మల్ని చూసిన క్షణమే వాకు నచ్చారు. మీకు అభ్యంతరం లేకపోతే... మీ పెద్దవాళ్ళను కలుసుకుని మిమ్మల్నే పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. మనసులోనే పెంచుకున్న ప్రేమ భావాన్ని బయట పెట్టేశారు - శైలేష్.

అతని మాటలు - నర్మద మనసులో అమృతపానంగా వర్షించాయి. అయినా.... నర్మద 'ఊ' అనలేదు.

ఏది చేసినా ఆలోచించి చేయాలనుకునే మనస్తత్వం ఆమెది. అందుకే... అతని కళ్ళలోకి చిత్తకాలంపాటు చూసి ... మౌనంగా అక్కడనుంచి తొట్రుపాటుతో కదలివెళ్ళిపోయింది.

ఒక నెల కాలం దొర్లిపోయింది.

నర్మదలో - శైలేష్ మళ్ళీ అదే అలజడ! - స్థలం అదే !

ఈసారి నర్మద మనసు కరిగింది. ఆశ చిగురించింది.

ఇంటికొచ్చి తన తల్లితో మాట్లాడుతానంటున్న శైలేష్ నోటిని మూసేసింది. "వద్దు... వద్దు. మాది సాంప్రదాయమైన కుటుంబం. ఇటువంటి ప్రేమ వివాహాలు మా ఇంటావంటా లేవు. మనం పెళ్ళిచేసుకుంటున్నామని తెలిస్తే మిమ్మల్ని, నన్నూకూడా మా వాళ్లు బ్రతకనీయరు. అందుకే... వాళ్లకు తెలియకుండా... ఇక్కడ కాకుండా... మీకోసం మరెక్కడకయినా దూరంగా నేను రావడానికి సిద్ధమే." నిశ్చయమైన తన అభిప్రాయాన్ని చెప్పేసింది - నర్మద.

ఆ మాటలంటున్నప్పుడు... నర్మద దేవతలా కనిపించింది - శైలేష్‌కు. తన పూరు తీసుకుపోయి నర్మదను అడంబరంగా పెళ్లి చేసుకున్నారు!

అది వారి శోభనం రాత్రి....

"థాంక్యూ నర్మదా! నా కోరిక మన్నించి నన్ను పెళ్లి చేసుకున్నందుకు ధన్యుణ్ణి. నిజంగా నువ్వు నా జీవితంలోకి ప్రవేశించినందుకుతో ఏదో అదృష్టమైపోయింది - " తన్మయంగా నర్మదను దగ్గరకు తీసుకున్నాడు శైలేష్.

[illegible]

ఆ నవ్వుకు ఆమె మనసులోని భావం - నువ్వు నా జీవితంలోకి ప్రవేశించి వుండకపోతే నాకిప్పటికీ చాందసమయిన ఆ వేశ్యావృత్తికే నమ్మకూడా బలవంతంగా బలిచేసివుండేది మా అమ్మ. నీ దర్శనమా అని ఇన్నాళ్ళకయినా అందరిలా కాగలిగిన ఇల్లాలిని ఈ తుర నమయాన్న నీకా విషయం చెప్పకుండా నాలోనే నమాధి చేసుకుంటున్నాను. కానీ... శైలేష్! ఆ రొంపిలో పుట్టిన నేను ముప్పయివిళ్లనుంచి కాపాడుకుంటూ వస్తున్న నా యవ్వనాన్ని మొదటిసారిగా నీకే అర్పిస్తున్నానన్న నిజం చెప్పినా నమ్మే మనస్తత్వంకాదు మీ మగాళ్లది. భార్యాభర్తల మధ్య దాపరికం వుండకూడదని చెబితే... నన్నీ పింపోనవంమీదనుంచి గెంటేస్తావ్ ! ఆ ఎంగిలి బ్రతుకులోకి పాప్పువి తరిమేస్తావేమోకూడా అదే భయం. అందుకే.... వెదుక్కుంటూ వచ్చిన ఈ అదృష్టాన్ని కాందనుకోలేక నీకీ విషయం ఎప్పటికీ చెప్పలేనంటూ.... భర్త మదిలోపై ముద్దుపెట్టుకుని... సారీ శైలేష్ అనుకుంది - నర్మద మనసులోనే మౌనంగా! అతను ఆ పిలుపునానికి కదిలి ఏమిటి 'నర్మదా' అన్నారు

"[illegible] కలకత్తాకో [illegible]" అంది. [illegible]

Jewels India Jewels Inc.
Kohinoor Diamonds
AT SAM & RAJ

The Trendsetters in diamond & gold jewellery

NUMBER ONE IN GOLD BUSINESS

24 KT. BANGLES
CHAINS AND KARA BARS & COINS
22 KT. JEWELRY
CORAL~JADE PEARLS ETC

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS

In case of any problem, just tell us. We will make good your loss even after you return from India.
We Trust And Respect Your Word. Why Go Somewhere Else?
Do Not Settle For Less—Buy The Best

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372